గూడూరు : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

తొర్రూరులో..

భక్తిశ్రద్ధలతో బక్రీద్

- జిల్లాలోని ఈద్గాలు, మసీదుల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని అలయ్‌బలయ్

జిల్లాలోని ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల్లో నమాజ్ చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువులు దైవ సందేశాన్ని వినిపించారు. ఇబ్రహీం త్యాగ నిరతిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ పట్టణంతో పాటు గూడూరు, గార్ల, తొర్రూరు, నర్సింహులపేట, డోర్నకల్, నెల్లికుదురు, చిన్నగూడూరు, పెద్దవంగర మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో బక్రీద్ పండుగను జరుపుకున్నారు.

- నమస్తే నెట్‌వర్క్, జూన్ 17

నెల్లికుదురు : అలయ్ బలయ్ తీసుకుంటున్న ముస్లింలు

పెద్దవంగర : ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

నెల్లికుదురులో..

గార్ల : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కురవి : సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

కురవి, జూన్ 17: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం కురవి ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు మహేశ్వరి ఆల్ ఇండియా లెవల్స్ జేఈఈ అడ్వాన్స్, హర్షిత జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించగా మంత్రి సీతక్క, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, ఎంపీ బలరాంనాయక్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే ఎక్కువగా ఉద్యోగాలు సాధిస్తున్నట్లు తెలిపారు. మనం ఆత్మగౌరవంతో బతుకున్నామంటే బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించడం వల్లనేనని గుర్తు పెట్టుకోవాలన్నారు. తాను పదితో చదువు ముగించి, ప్రజాసమస్యలపై పోరాటానికి తుపాకీ పట్టానని, ఇప్పటికీ స్టూడెంట్‌నేనన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఆర్డీవో అలివేలు, సీఈవో రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ బండి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

మరిపెడ : ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య అందుతున్నదని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె మున్సిపల్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, ఎంపీ బలరాంనాయక్, కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

గూడూరు : ఇటీవల కర్రల లోడ్ లారీ బోల్తా పడడంతో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలను మంత్రి సీతక్క సోమవారం పరామర్శించారు. మండలంలోని కొంగరగిద్దలోని కానిస్టేబుల్ పాపారావు ఇంటికి వెళ్లి, ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించి, ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం మచ్చర్ల గ్రామంలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుడు దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, డీఎస్పీ తిరుపతిరావు, సీఐ బాబురావు, ఎస్సై నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ ఏఎంసీ వైస్ చైర్మన్‌గా నరేశ్‌రెడ్డి

ఎడ్ల నరేశ్‌రెడ్డి

గూడూరు, జూన్ 17 : నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా మండలానికి చెందిన ఎడ్ల నరేశ్‌రెడ్డి నియామకమయ్యారు. మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన నరేశ్‌రెడ్డి కాంగ్రెస్‌లో కీలక నేతగా పనిచేశారు. బ్రాహ్మణపల్లికి చెందిన సమ్మెట శ్రీనివాస్‌గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. కాగా, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నరేశ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

రాధక్క మృతి తీరనిలోటు

కొత్తగూడ, జూన్ 17 : ప్రతిఘటన పోరాట యోధురాలు రాధక్క మృతి తీరనిలోటని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకుడు బుర్కా బుచ్చిరాములు అన్నారు. కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కృష్ణ స్మారక భవనంలో రాధక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాధక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత నిర్మాత చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిని, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన రాధక్క భారత విప్లవోద్యమంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొందారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గట్టి సురేందర్, గజ్జి సోమన్న, యాదగిరి, యుగేంధర్, ఐఎఫ్‌టీయూ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, మంగన్న, రాంసింగ్, టీ ప్రభాకర్, బీ లక్ష్మయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నరేందర్‌ను సన్మానిస్తున్న ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు

దేశ రక్షణలో ఆర్మీ జవాన్ల పాత్ర కీలకం

తొర్రూరు, జూన్ 17: దేశ రక్షణలో ఆర్మీ జవాన్ల పాత్ర కీలకమని ఎంపీటీసీలు ముద్దం విక్రమ్‌రెడ్డి, డొనుక ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బేడ బుడగ కులస్తుడు కిన్నెర (ఇస్లాంపూర్) యాకయ్య కొడుకు నరేందర్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా సోమవారం గ్రామంలో బీబీజే సంక్షేమ సంఘం, బీబీజే హిందూ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద కుటుంబంలో పుట్టి దేశ సేవ చేసేందుకు ఆర్మీ ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణమన్నారు. నరేందర్‌ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, సినీ నటుడు కిన్నెర యాదగిరి, శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, ముద్దం వీరారెడ్డి, కిన్నెర తులసిరామ్, కడెం వెంకటేశ్వర్లు, కల్యాణి సైదులు, గంధం శ్రీరాములు, సిరిపాటి రాందాస్, కడెం రమేశ్, చార్ల శంకరి, కిన్నెర శివాజీ, సిరిపాటి వెంకటేశ్, సిరిపాటి విశాల్, కల్యాణి శ్రీనివాస్, కిన్నెర రాజ్‌కుమార్, సిరిపాటి రాఘవేంద్ర, పస్తం శ్రీనివాస్, కిన్నెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.6 వేల పింఛన్ అమలు చేయాలి

కేసముద్రం, జూన్ 17 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్‌ను వెంటనే అమలు చేయాలని దివ్యాంగుల ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి పోలెపాక శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. వెంటనే దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.4వేల పింఛన్ అందజేయాలని కోరారు. 2016 చట్టం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు రిజర్వేషన్లు వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందేరామ్‌బాబు, మండల అధ్యక్షుడు వెంకన్న, రాంపల్లి వెంకన్న, అరుణ్, కేతమ్మ, మీరా సాహెబ్, వీరభద్రం, సామ్యేల్, కొమురయ్య, యుగేంధర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పోలెపాక శంకర్

గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వాసవీ క్లబ్ బాధ్యులు

అవసరార్థులకు అండగా వాసవీ క్లబ్

తొర్రూరు, జూన్ 17: అవసరార్థులకు అండగా వాసవీ క్లబ్‌లు అందిస్తున్న సేవలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మల్టీ పుల్ ట్రెజరర్ శ్రీనాథ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో డాన్ టు డన్స్క (సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు) నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాసవీ మాత ఆలయంలో పూజలు నిర్వహించి 20 కుర్చీలను ఆలయానికి, 10మంది పేద వీధి వ్యాపారులకు గొడుగులు, ఐదుగురు చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల 10 మంది వృద్ధులకు చేతి కర్రలు అందజేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ గుమ్మడవెల్లి నారాయణ, రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరి గౌరీశంకర్, జోన్ చైర్మన్ మంచినీళ్ల నవీన్, క్లబ్ అధ్యక్షుడు బిజ్జాల అనిల్‌కుమార్, కార్యదర్శి రాము, కోశాధికారి మధు, వాసవీ వనిత క్లబ్ అధ్యక్షులు గాయత్రి, వాసవీ సిల్వర్ స్టార్ అధ్యక్షుడు సురేశ్, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు లింగమూర్తి, సరస్వతి క్లబ్ అధ్యక్షుడు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



కవి దంపతులను సన్మానిస్తున్న శ్రీశ్రీ కళావేదిక బాధ్యులు

కవి దంపతులకు సన్మానం

ఇనుగుర్తి, జూన్ 17 : తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత శీలం రాజిరెడ్డి కృష్ణకుమారి దంపతులను సోమవారం సన్మానించారు. రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఫాదర్స్‌డే సందర్భంగా తాను రాసిన 'నా పుట్టుక సూత్రధారి, నాపై మెట్టుకు పాత్రధారి' కవిత్వానికి శ్రీశ్రీ కళావేదిక సన్మానించి ప్రశంసాపత్రం అందించినట్లు తెలిపారు.

లఘుచిత్ర పోటీల్లో రాష్ట్రస్థాయి అవార్డులు

బయ్యారం, జూన్ 17 : సందేశాత్మక లఘు చిత్రాల పోటీల్లో రెండు రాష్ట్రస్థాయి అవార్డులు బయ్యారం వీరన్న క్రియేషన్స్‌కు దక్కాయి. కేసిరెడ్డి కనకారెడ్డి ఫిలిం (కరీంనగర్) ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయి లఘు చిత్రాల పోటీలు నిర్వహించారు. సమాజంలో పడిపోతున్న మానవతా విలువలను కాపాడేందుకు, ఉమ్మడి కుటుంబాల మధ్య అనుబంధాలు పెంపొందేలా సందేశాత్మక చిత్రాలను బయ్యారం వీరన్న క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్మాత మంజూయాదవ్ నిర్మించగా, అవి ప్రజాదరణ పొందాయి. ఉత్తమ నిర్మాతగా మంజూయాదవ్‌కు, 'బుక్కెడు బువ్వ' చిత్రంలో నటించిన నటి సీతామహాలక్ష్మికి ఉత్తమ నటిగా అవార్డులు దక్కాయి.

భగీరథ నీరు వృథా..

దంతాలపల్లి, జూన్ 17: అధికారుల నిర్లక్ష్యం కారణంగా మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నది. దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం శివారు వరంగల్–ఖమ్మం రహదారి పక్కన భగీరథ మెయిన్ పైపులైన్ లీకై చాలారోజులుగా నీరు వృథాగా పోతున్నది. ఈ నీరంతా పడమటిగూడెం గ్రామానికి చెందిన రైతు చిమ్ముల వెంకట్‌రెడ్డి వ్యవసాయ భూమిలోకి చేరడంతో పొలం దున్నే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. లీకేజీ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించాడు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి పైపులైన్‌కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో వృథాగా పోతున్న నీరు

దాడిలో ఒకరి మృతి

మరిపెడ, జూన్ 17 : బావ, బావమరిది మధ్య జరిగిన గొడవ బావమరిది మృతికి కారణమైంది. ఈ ఘటన మండలంలో సోమవారం జరిగింది. మరిపెడ సీఐ హథీరాం కథనం ప్రకారం.. దంటకుంట తండాకు చెందిన గుగులోత్ మంత్రి, లక్ష్మి దంపతుల మధ్య గొడవ జరగడంతో, లక్ష్మి వెంకట్యాతండాకు చెందిన తన అన్న పాండుకు చెప్పింది. ఈ విషయంపై పాండు బావ మంత్రిని మందలిస్తుండగా కర్రతో దాడి చేశాడు. తీవ్ర గాయాలైన పాండును హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి భార్య మంగ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..

పెద్దవంగర : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చిట్యాలలో సోమవారం జరిగింది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం.. జనగామ జిల్లా కొడకండ్ల మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన బొజ్జ అరుణ్‌కుమార్ (29) తన ఫ్రెండ్‌ను కలిసేందుకు బైక్‌పై మండలంలోని చిట్యాలకు వచ్చాడు. ఫ్రెండ్‌ను కలిసి తిరిగి వెళ్తుండగా బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అరుణ్‌కుమార్ తల్లి సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రైతుకు హెడ్‌కానిస్టేబుల్ ప్రథమ చికిత్స

రైతుకు ప్రథమ చికిత్స చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ

నర్సింహులపేట, జూన్ 17 : వ్యవసాయ భూమి వద్ద తగాదాల కారణంగా గాయాలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన రైతును చూసి చలించిపోయిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణ ప్రథమ చికిత్స చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. భూమి తగాదా విషయంలో మండలంలోని వస్రంతండాకు చెందిన జాటోత్ పూల్‌సింగ్‌పై అదే తండాకు చెందిన లూనావత్ సూర్య గడ్డపారతో దాడి చేశాడు. తీవ్ర గాయాలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పూల్‌సింగ్‌ను చూసి హెడ్ కానిస్టేబుల్ కృష్ణ స్టేషన్‌లో ఉన్న ప్రథమ చికిత్స కిట్‌తో గాయానికి కట్టు కట్టాడు. ఫిర్యాదు స్వీకరించి, చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. పూల్‌సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపాడు.

విరాళం అందజేసిన రామారావు – శేషకుమారి దంపతులు

విరాళం అందజేత

గార్ల, జూన్ 17 : మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలోని ధ్వజస్తంభం ఇటీవల వీచిన పెను గాలులకు కూలిపోయింది. విషయం తెలుసుకున్న గార్ల పట్టణానికి చెందిన కందగట్ల రామారావు – శేషకుమారి దంపతులు ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠకు రూ. 51,116 విరాళంగా ఆలయ ఈవోకు సోమవారం అందజేశారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు.

పెనుగొండ శివారులో మృతదేహం

కేసముద్రం, జూన్ 17 : మండలంలోని పెనుగొండ శివారులో సోమవారం గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఎస్సై వంశీధర్ కథనం ప్రకారం.. పెనుగొండ శివారులో ఉదయం స్థానికులు గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ఇనుగుర్తి, జూన్ 17 : మండలంలోని చిన్ననాగారంలో సోమవారం తెలంగాణ సాంస్కృతిక కళా బృందం ఆధ్వర్యంలో బడిబాట, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సారథి మేరుగు రవీందర్‌గౌడ్, కళాకారులు గిద్దె రాంనర్సయ్య, కొలిశెట్టి సత్యనారాయణ, దర్శనం యుగేంధర్, ఆరెపల్లి నరేశ్, డప్పు యుగేంధర్, బక్కి యాదయ్య, బోడ రమేశ్, మునికుంట్ల ఐలేశ్, కీర్తి, రాజ్యలక్ష్మి, రోజా తదితరులు పాల్గొన్నారు.

చిన్న నాగారం గ్రామంలో పాటలు పాడుతున్న కళాకారులు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అండగా నిలవాలి

డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

దంతాలపల్లి, జూన్ 17: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయిలోనే పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తే వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారన్నారు. యువత చిన్న వయసులోనే మత్తుపదార్థాలకు అలవాటు పడి పక్కదారి పట్టడం బాధాకరమన్నారు. మరిపెడకు కోర్టు, ఆర్డీవో కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మహబుబాబాద్ ఎంపీ బలరాంనాయక్, మండల అధ్యక్షుడు బట్టూనాయక్, ఎంపీటీసీలు సతీశ్, యాకన్న, పీఏసీఎస్ చైర్మన్ రాము, నాయకులు బాలాజీ, నవీన్‌రెడ్డి, లింగరెడ్డి, గురుపాల్‌రెడ్డి, తండా రాములు, రవీందర్, యాకన్న, శ్రీను, మధుకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లింగన్న, జానీపాషా, హరికృష్ణ, సంపత్ పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

EDUCATION

★ రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్; డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565